క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్

- మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- జడ్చర్ల

గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్ పోటీలను నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడల ముగింపు సందర్భంగా మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డితో కలిసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు యువతకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని ఇస్తాయన్నారు. ప్రతిఒక్కరూ రోజువ్యాయామం చేయడంతోపాటు పలు క్రీడలను ఆడాలని, చదువుతోనే కాకుండా క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అనంతరం మండల స్థాయి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, ఎంఈవో మంజులదేవి, ఎంపీడీవో, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాలపై అవగాహన



హన్వాడ: మండల పరిధిలోని పులిగుండు తండా సమీపంలో జరిగే రోడ్డు ప్రమాదాలపై బుధవారం రోడ్డుపై స్టాపర్లు పెట్టి వాహన చోదకులకు ఎస్ఐ రవి నాయక్ అవగాహన కల్పించారు. వాహనదారులు అతివేగంతో వెళ్లరాదని తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. రోడ్డుపై ఉన్న సూచికలను గమనించి వెళ్లాలని సూచించారు. మైనర్ విద్యార్థులకు వాహనాలు ఇవ్వరాదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు బృందం పాల్గొన్నారు.

మండుటెండలో బాల్యం

- పశువుల కాపరులుగా.. పుస్తక పఠనం కరువు
- వేసవిలో బాలలపై ప్రత్యేక శ్రద్ధ కరువు
- తల్లిదండ్రులను చైతన్య పరచడంలో అధికారులు విఫలం
- వేసవిలో ఇంటిదగ్గర ప్రత్యేక వ్యవస్థతో విద్య అందివ్వాలి



నవ తెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మండుటెండలో బాల్యం మగ్గిపోతుంది. పాఠశాలలు ముగియగానే చిన్నారులు ఇంటి దగ్గరే ఉండి విద్యను నెమరు వేసుకోవాల్సిన అవసరం ఉంది. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల పైగా నమోదై బయటకు వెళ్లడానికి ఒకవైపు భయపడుతుంటే మరోవైపు బాల, బాలికలను పశువుల మేపడానికి పంట పొలాల్లోకి పంపిస్తున్నారు. పాఠశాలలు ముగియకముందే విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి వేసవిలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నత చదువులకు వెళ్లడానికి ఉపయోగపడే పుస్తకాలను పఠనం చేయించాలని చెప్పాల్సి ఉంది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అందుకు పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వేసవిలో సెలవులు మొదలుకాగానే తమ పిల్లలను పంట పొలాల్లోకి తీసుకెళుతున్నారు. మరి కొందరైతే బడి లేకుండానే పశువులు మేకల కాపలాకోసం పంపిస్తున్నారు. దీంతో బాల్యం చదువుకు దూరమై బతుకు భారంగా ఉంటున్నారు.

బతుకు భారమై చదువుకు దూరమై

గ్రామీణ ప్రాంతంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన పిల్లలు బడికి దూరమవుతున్నారు. కుటుంబాలు ఆర్థిక భారంతో పిల్లల్ని బడికి పంపించలేని వారు కొందరైతే బడికి పంపించిన వారు సైతం సెలవుల్లోనూ వేసవి కాలంలో పిల్లలను పశువుల కాపలా పెడుతున్నారు. వేసవిలో బయటికి వెళితే వడదెబ్బ అతివిరోచనాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వైద్యశాఖ చెబుతుంది. వేసవిలో పెద్దవారికే వడదెబ్బ తగులుతుంది. అలాంటిది చిన్నారులు 10ఏళ్లలోపు పిల్లలు పశువుల కాపరులుగా ఉంటున్నారు. మహబూబ్నగర్ జిల్లాలో 820 పాఠశాలలు ఉన్నాయి. నాగర్‌కర్నూల్‌లో 825 గద్వాలలో 461 వనపర్తిలో 537 నారాయణపేటలో 511పాఠశాలలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 5 లక్షలకుపైగా విద్యార్థులు చదువున్నారు. గతఏడాది ప్రభుత్వ లెక్కల ప్రకారం 20,000 మంది విద్యార్థులు బడికి దూరంగా ఉన్నారు. ఇటుక పిల్లల్లో పని చేస్తున్న కార్మికులు కాగితపు నుజ్జు వేరుకునేవారు బొగ్గు తయారీ కేంద్రాల్లో పనిచేస్తున్న వారి పిల్లలు బడికి దూరంగా ఉన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలలో బాల, బాలికలను చేరుస్తున్నామని ఉపాధ్యాయులు మొదలుకొని జిల్లా విద్యా అధికారి దాకా చెప్పారు. అయితే బడికి దూరంగా ఉన్న వారిని ఎలాగు బడిలో చేర్పించలేదు. బడికి వెళుతున్న వారిలో అయినా వేసవిలో ఉష్ణోగ్రతలకు దూరంగా ఉంచే విధంగా ప్రయత్నం చేయడం లేదు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వాటి నుంచి ఉపశమనం ఎలా పొందాలన్నా విషయంపై బాలబాలికల తల్లిదండ్రులను చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది.

పూర్వ విద్యార్థుల పుస్తకాలను వివిధ స్థాయిలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అందజేయాల్సి ఉంది. పాఠశాలలు మూగీకముందే పుస్తకాలను అందజేస్తే వేసవిలో ఇంటిదగ్గర చదువుకునే అవకాశం ఉంది. ఇటు ఇంటిదగ్గర ఎటువంటి పాఠ్య పుస్తకాలు లేకపోవడం అందుకు అవసరమైన అవగాహన ఇవ్వకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమై బాలకార్మికులుగా పనులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పుస్తకాలను సరఫరా చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను చైతన్య పరచడంలో విఫల మవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వేసవిలో ఒక ప్రత్యేక విధానాన్ని అమలు చేసి విద్యార్థులు బయటకు వెళ్లి ఉష్ణోగ్రతల బారిన పడకుండా చూడాలని వ్యక్తి విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

ఉమ్మడి జిల్లాలో జిల్లా విద్యాధికారులు వేసవి సెలవులకు ముందే ఒక విధానాన్ని అమలు చేయాలి. విద్యార్థులు బయటికి వెళ్లకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులకు అప్పగించాలి. ఇలా ఒక విధానం అంటూ లేకపోవడంతో విద్యార్థులు చాలా మంది చదువుకు దూరమవుతున్నారు. ఇంకా వేసవిలో పావుల దగ్గరకు ఈతకు వెళ్లడం ఒంటి పనులకు దూరంగా ఉంచాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేసవిలో విద్యార్థులపై ఒక స్పష్టమైన విధానాన్ని అమలు చేయాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

ఉష్ణోగ్రతలకు దూరంగా ఉండాలి



బాల, బాలికలు చిన్నారులు పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా వేసవిలో ఉష్ణోగ్రతల బారిన పడితే వెంటనే ప్రాథమిక చికిత్స కేంద్రానికి వెళ్లాలి. వేసవి సెలవులలో విద్యార్థుల తల్లిదండ్రులు స్వ యంగా విద్యార్థుల పర్యవేక్షణ చేయాలి. వేసవి సమయంలో వారికి పశువుల కాపరులుగా ఇతర వ్యవసాయ పొలం బాధితులను అప్పగించరాదు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలు నివారణ చేయవచ్చు.

– డీఈవో గోవిందరాజులు

ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తే చర్యలు

- ఎస్పీ కె నరసింహ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అర్ధరాత్రి సమయాల్లో ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా డీజే సెట్లు, బ్యాండ్‌ను ఉపయోగిస్తూ శబ్ద కాలుష్యానికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని ఎస్పీ నరసింహ తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో అర్ధరాత్రి సమయాల్లో పెళ్లి ఊరేగింపులో ఏర్పాటు చేస్తున్న డీజే సెట్‌తోపాటు బ్యాండ్ వాయిద్యాలు వినియోగం అధికంకా వడంతోపాటు అధిక శబ్దాల కారణంగా ప్రజలతోపాటు వ్యాధిగ్రస్తుల ఇబ్బందులకు గురవుతుండడంతో అర్ధరాత్రి వేళల్లో 100 డయల్ ద్వారా ఫిర్యాదుల సంఖ్య అధికం కావడంతో ఈ సమస్యపై మహబూబ్‌నగర్ పోలీస్ ప్రత్యేక చర్యలకై సిద్ధమయ్యారు. ఆర్ధరాతి సమయమాల్లో డీ జే వినియోగించడం ద్వారా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లుగా ఫిర్యాదులు వస్తుండడంతో ఇకపై డీజే ఇతర వాయిద్య బృందాలు వారు సైతం తప్పనిసరిగ్గా సమయపాలన పాటించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా శుభకార్యాలకు డీజే, బ్యాండ్ వాయిద్యాలు వినియోగించుకోనే వ్యక్తులకు ముందస్తుగానే పోలీసులు నిబంధనలను తెలియపర్చాలని ఎస్పీ తెలిపారు. అలాగే ఎవరైన శబ్దకాలుష్యానికి గురిచేస్తూ డీజే వినియోగిస్తున్నట్లయితే తక్షణమే డయల 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

బొడ్రాయి పండుగలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

నవ తెలంగాణ- బాలానగర్

మండల కేంద్రంలో మూడు రోజులపాటు జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి లక్ష్మారెడ్డి బుధవారం హాజరై బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం టీఆర్ఎస్ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి అన్నదానంలో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకటచారి, గ్రామ సర్పంచ్ శ్రీమతి విజయలక్ష్మి తిరుపతి, టీఆర్ఎస్ అధ్యక్షుడు పి శ్రీనివాసరావు, యాదగిరిగౌడ్‌తోపాటు పలువురు గ్రామపెద్దలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బొడ్రాయి పండుగలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు



నవతెలంగాణ - బాలానగర్

మండల కేంద్రంలో జరగుతున్న బొడ్రాయి పండుగకు బుధవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి విజయలక్ష్మి తిరుపతి అన్న ఆహ్వానం మేరకు మండలంలోని బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నందారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హరిసింగ్‌నాయక్, బాలానగర్ గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్లాసులు నిర్వహించాలి

- డీఈవో రవీందర్

నవతెలంగాణ -హన్వాడ

మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో కాంప్లెక్స్ హెచ్ఎంల సమావేశం ఎంఈవో రాజు నాయక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి ఏ రవీందర్ హాజరై మాట్లాడారు.. పదోతరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు వెంటనే తరగతులు నిర్వహించి విద్యాబోధన చేయాలన్నారు. యూడైస్ వివరాలు నేషనల్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. పాఠశాలలో పారిశుద్ధ్య పనులు పాఠశాల హెచ్ఎంలు త్వరితగతిన పూర్తిచేయించాలని సూచించారు. మనఊరు - మనబడి పనులు పురోగతిపై యూనిఫార్మ్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం క్రీడలు విజయవంతం చేయాలన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం శతాబ్ది ఉత్సవాలను తెలంగాణ అవతరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. సెక్టోరియల్ అధికారులు వెంకటరామిరెడ్డి, మండల ఎంఈవో వెం కటయ్య, నోడల్ అధికారులు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- బాలానగర్

మండల పరిధిలోని గురువారంమోతీగనాపూర్, హేమాజీపూర్, పెద్దరేవల్లి, మోదంపల్లి, చిన్నరేవల్లి గ్రామాల్లో రైతు వేదిక భవనాల వద్ద ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మండల ఐకేపీ మహిళా సంఘాల ద్వారా వరి కొనుగోలు చేస్తున్నా మని ఏపీఎం నాగరాజు తెలిపారు. రైతులు మధ్య దళారులను మోసపోకుండా మిల్లర్లకు నేరుగా అమ్ముకోకుండా రైతులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేసి డబ్బులను తమ ఖాతాలో జమచేస్తుందని నాగరాజు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పది మంది బైండోవర్

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధిలో ఇటీవల షేక్‌పల్లిలో మంగళవారం మత్స్యకారులు, మైనార్టీల మధ్య జరిగిన గొడవలో గాయాలు కాగా పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాలు ఫిర్యాదు చేయడంతో 7మంది ముస్లింలపై, ముగ్గురు మత్స్యకారులను బుధవారం తాసిల్దార్ ఆంజనేయులు ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా మరోసారీ ఎవరూ ఎవరి దగ్గరకు వెళ్లి గొడవ పెట్టుకున్న రూ. 5 లక్షల రూపాయలు జరిమానాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

బాలానగర్ : సీఎం కప్పు గెలుచుకోవాలని అన్ని మండలాలలో క్రీడాకారులకు రెండు మూడు రోజులపాటు క్రీడాకారులు పలు స్పోర్ట్స్ లలో గెలుపొందిన క్రీడా కా రులకు మండల తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కృష్ణారావు గెలుపొందిన క్రీడాకారులకు బహు మతులను బుధవారం అందజేశారు. సీఎం కప్ స్టేట్ సెల క్షన్‌కు మోతిగానాపూర్ ఎంపికైనట్లు వారు తెలిపారు. వారితోపాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, ఉడిత్యాల సర్పంచ్ మల్లేష్‌యాదవ్, నర్సింహులు ఉన్నారు.

రాజాపూర్: మండల కేంద్రంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కఫ్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమ తులను డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ రమేష్‌నాయక్, వైస్ ఎంపీ మహిపా లెరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సింహులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎస్సై నరహరి, కో -ఆప్షన్ నెంబర్ అల్తాఫ్, బంగారి వెంకటేష్, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.



ఐకేపీ, వీవోఏలను ఉద్యోగులుగా గుర్తించాలి: సీఐటీయూ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఐకేపీ, వీవోఏలను ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఐకేపీ, వీవోఏల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు మంజుల అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై మాట్లాడుతూ.. ఐకేపీ, వీవోఏలను సెర్ప్‌ద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ. 26వేలు అమలుపరచాలని, పది లక్షల సాధారణ ప్రమాద బీమా కల్పించాలని, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వీవోఏల వ్యక్తిగత ఖాతాల్లో చెల్లించాలని, సీసీలుగా ప్రమోషన్స్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం గత 31 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో వీవోఏలు ఉన్నారని వారి సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో సమ్మెను ఉధృతం చేస్తామని 18 నుంచి జిల్లా కేంద్రంలో ఆందోళన ధర్నాలు 22న కలెక్టరేట్ ముట్టడి చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇందులో వీవోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వశ్యాబేగం, రమాదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ

- మౌళిక వసతులు బాగుంటే పెద్ద పెద్ద పరిశ్రమలు
- మంత్రి డాక్టర్ వి .శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పట్టణాన్ని సుందరమైన, ఆరోగ్యవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిలో భాగంగా త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నటు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మౌలిక వసతులు బాగుంటే పెద్ద, అంతర్జాతీయ సంస్థలు తరలివస్తాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం పర్యాటక, మున్సిపల్, ఇరిగేషన్ ఇంజనీర్లు, నిపుణు లతో కలిసి ట్యాంక్ బండ్ పనులను మంత్రి తనిఖీ చేశారు. వర్షాకాలంలో వర్షపు నీరు చెరులోకి వచ్చినప్పుడు చెత్త, చెదారం రాకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఎఫ్‌టీఎల్ నిర్ధారణ, మురికి నీరు ట్యాంక్ బండ్‌లోకి రాకుండా తీసుకునాల్సిన చర్యలపై ఆయన ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఇరిగేషన్ అధికారులు తక్షణమే గేట్ వాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. మురికి నీరు సులభంగా వెళ్లే విధంగా డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. జాలీలు ఏర్పాటు చేసి చెత్తాచెదారం రాకుండా కేవలం వర్షపు నీరు మాత్రమే ట్యాంక్ బండ్ లోకి వచ్చే విధంగా ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన సూచించారు. మినీ ట్యాంక్ బండ్ పరిసరాలు ఆక్రమణకు గురికా కుండా కలెక్టర్, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. గుర్రపు డెక్కను, చెత్తను తొలగించేందుకు ప్రత్యేకంగా యంత్రాలు ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. దీనికోసం సముద్ర ప్రాంతంలో పనిచేసిన పర్యాటక శాఖకు చెందిన నిపుణుల సేవలను వినియోగించుకుంటామన్నారు. వారి సాంకేతిక పరిజ్ఞానంతో చెత్త, చెదారం ట్యాంక్ బండ్‌లోకి రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకువస్తామని, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్టీపీలు, ట్రంక్ మెయిన్స్ ఎక్కడ ఏర్పాటు చేయాలో మున్సిపల్ అధికారులు ఒక ప్రణాళిక రూపొందించి సాధ్యమైనంత త్వరగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని ఆయన ఆదేశించారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతోపాటు, మిగతా ఇతర సౌకర్యాలతో పాటు, ఐటీ కారిడార్‌లో పరిశ్రమలు వస్తే పట్టణం చుట్టు పక్కల ఆస్తుల విలువలు పెరిగేందుకు ఆస్కారం ఉందన్నారు. విదేశీ పర్యటనలో ఉన్న పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్... విదేశీ పారిశ్రామికవేత్తలు మహబూ బ్‌నగర్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా వారిని ఆహ్వానిస్తామని.. తనకు హామీ ఇచ్చినట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి పర్యా వరణ పరిరక్షణపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొం దించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కలెక్టర్ రవినాయక్, ఎస్పీ నర్సింహ, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్‌రాం లక్ష్మణ్, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, నీటిపారుదల శాఖ ఈఈ మనోహర్ తదితరులు ఉన్నారు.



ముగిసిన సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ -హన్వాడ

మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గత మూడు రోజులుగా జరిగిన సీఎం కప్ క్రీడలు ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బాలరాజ్ హాజరై మాట్లాడారు.. క్రీడాకారులు సోదర భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆటలో గెలుపు ఓటమి సహజమని క్రీడాకారులు గమనించాలన్నారు. ఓడిపోయిన వారు కృంగిపోరాదని గెలిచినవారు పొంగిపోరాదని సూచించారు. క్రీడాకారులు నైపుణ్యము వెలికితీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహించిందన్నారు. మండలస్థాయిలో ఎంపికైన వారికి జిల్లా స్థాయిలో ఎంపికలు ఉంటాయని జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో నైపుణ్యాలను ప్రదర్శించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కబడ్డీ విన్నర్స్ కొత్తపేట రన్నర్ గా మాదారం వాలీబాల్ విన్నర్గకు కొత్తపేట రన్నర్‌గా ఇబ్రహీంబాద్ కోకో విన్నారుగా రేపు రన్నర్ గా ఇబ్రహీంబాద్ ఫుట్బాల్ మొదటి బహుమతి వేపూరు 400 మీటర్స్ అథ్లెటిక్స్‌లో కే గణేష్ సంకర రాజేష్ దీపక్ ద్వితీయ తృతీయ వంద మీటర్ల పరుగు పందెంలో ప్రవీణ్ చెన్నయ్య ధర్మేందర్ ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను తెలుసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్యగౌడ్, పెదదర్పల్లి సర్పంచ్ వెంకన్న, కొత్తపేట సర్పంచ్ చిన్నమ్మ, టీఆర్ఎస్ నాయకులు సత్యం, శ్రీనివాసులు, బాలకృష్ణయ్య, కో -ఆప్షన్ నెంబర్ అన్వర్ హుస్సేన్, ఎంపీడీవో ధనుంజయగౌడ్, తాసిల్దారు బక్క శ్రీనివాసులు, ఏవో కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పునరావాస కేంద్రం పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్



నవతెలంగాణ- జడ్చర్ల

పాలమూర్ - రంగారెడ్డి ఎతిపోతల పథకంలో భాగంగా ఏర్పాటు చేయనున్న ఉదండాపూర్ పునరావాస కేంద్రంలో తక్షణమే అన్ని శాఖలు పనులు ప్రారంభించాలని కలెక్టర్ జి. రవి నాయక్ ఆదేశించారు. బుధవారం ఉదండాపూర్ ఆర్అండ్ ఆర్ పనుల ను సందర్శించి పనులను తనిఖీ చేశారు. ఉదండాపూర్ ఆర్అండ్ఆర్ కేంద్రంలో మౌ ళిక సదుపాయాల కల్పనలో భాగంగా ఆయా ఇంజనీరింగ్ శాఖల ద్వారా ఇప్పటివరకు చేపట్టిన పనులపై కలెక్టర్ ఆరా తీశారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు ఎక్కు వ మంది లేబర్‌ను నియమించాలని, అదేవిధంగా మెటీరియల్ ముందే డంప్ చేసుకోవాలని చెప్పారు. ఆర్అండ్ఆర్ కేంద్రానికి వచ్చే ఇరువైపు ప్రధాన రహదారులను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేయాలన్నారు. ఆర్అండ్ఆర్ కేంద్రంలో నిర్మించనున్న పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైకుంఠదామం తదితర పనులకు సంబంధించి కాంట్రాక్టర్లు గతంలో టెండర్లు వేసి పనులు చేసేందుకు ముందుకు రానందున ఆగిపోయాయని ఆయా ఇంజనీరింగ్ విభాగాల ఇంజనీర్లు కలెక్టర్ దృష్టి తీసుకురాగా తక్షణమే వారందరితో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కొన్ని పనులు విద్యుత్ కనెక్షన్ వల్ల ఆగిపోయాయని తెలుసుకుని విద్యుత్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ తక్షణమే విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయాలని, ఆర్అండ్ఆర్ కేంద్రంలో సబ్ స్టేషన్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, టీఎస్ ఎంబీడీసీ తదితర శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై ఆయన సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా నిర్మించనున్న ఓ హెచ్‌బీఆర్‌కు స్థలాన్ని ఫైనల్ చేయాలని అధికారులతో కోరారు. కార్యక్ర మంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఆర్డీవో అనిల్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ శివకుమార్, మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటరమణ, డీఈలు నరేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈలు పుల్లారెడ్డి, వెంకట్ రేడ్డి, తాసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

సీపీఐ సీనియర్ నాయకులు ఈర్ల నరసింహ మృతి

- ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన నాయకులు

నవ తెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి



సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈర్ల నరసింహ బుధవారం ఉదయం హైదరాబాద్‌లో హస్తినాపురంలోని గాయత్రి ఆస్పత్రిలో మృతిచెందారు. ఈర్ల నరసింహ డిగ్రీ వరకు చదువు పూర్తి చేసిన వెంటనే కమ్యూనిస్టుపార్టీలో కార్యకర్తగా చేరాడు. ఆయన స్వగ్రామమైన మహబూబ్‌నగర్ జిల్లా, బీజనపల్లి మండలం, వెలుగొండలో (పాలేర్లు) కూడగట్టి వారికిచ్చే జీతం పెంచాలని పోరాటం చేశారు. వెలుగొండలో పార్టీ నిర్మాణం కోసం భూస్వాముల దౌర్జన్యాలను తట్టుకొని దాదాపు 40అక్రమ కేసులు ఎదు ర్కొని నిలబడి గ్రామంతోపాటు మండలంలోభారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐని ఒక బలమైన పార్టీగా నిర్మాణం చేసిన నాయకుడు ఈర్లానరసింహ పార్టీ నాయ కుడిగా ఉంటూ 1980 నుంచి 2019వరకు వరసగా సర్పంచ్, ఎంపీటీసీ పద వులను చేపట్టారు. ఇప్పుడు ఆయన సతీమణి ఎంపీటీసీగా కొనసాగుతున్నారు. ఉమ్మడి జిల్లాకు పార్టీ కార్యదర్శిగా 17సంవత్సరాలు పనిచేశారు. పార్టీలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ ఈర్ల నరసింహ పనిచేశారు. నాలుగు సంవత్సరాల క్రితం గ్రామంలో రోడ్డువెంబడి నడుచుకుంటూ వస్తుండగా ఒకఎద్దు తగిలి కోమలోకి వెళ్లిన నరసింహ సుదీర్ఘకాలం అనారోగ్యంతోఉండి చికిత్స అనంతరం కోలుకొని గ్రామంలో ప్రజల సమస్యలు వింటూ వారి సలహాలు సూచనలు ఇస్తున్న క్రమంలో నెలరోజుల కిందట అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం హైదరాబాదులో గాయత్రి ఆస్పత్రిలో తీసుకెళ్లగా బుధవారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారని తెలియజేయుటకు చింతిస్తున్నాం వారి మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటనే వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూన్నాం.

మహబూబ్ నగర్: సీపీఐలో రాష్ట్రస్థాయి నాయకుడిగా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శిగా కొన్ని సంవత్సరాలు సేవలందించిన ఈర్ల నరసింహ మృ తిపై బుధవారం రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం ఖలీల్ ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. 17మే ఉదయం 11 గంటలకు హైదరాబాదులోని ఒక ఆస్పత్రిల్లో చికిత్స పొందుతూ మృతిచెందారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మతోన్మాద వ్యతిరేక ఉద్యమానికి ఆయన అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. కార్మిక వర్గం తరపున ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్టు ఆయన తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- అదనపు కలెక్టర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషిలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం బుధవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్ నుంచి తెలంగాణ చౌరస్తా, పాత డీఈవో కార్యాలయం, న్యూటన్ మీదుగా తిరిగి స్టేడియం గ్రౌండ్ చేరుకునేలా ఉద్దేశించి జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రీన్ ర్యాలీ వాక్‌ను ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్యం వల్ల కలిగే నష్టా లపై సమాజంలోని అందరికీ తెలియజేయాల్సిన అవ సరం ఉందని, ముఖ్యం గా ప్లాస్టిక్ వాడకం,అలాగే వివిధ రకాల గ్యాస్‌లను ఉత్పత్తి చేసే వస్తువుల వినియోగాన్ని తగ్గించడం, అదే సమయంలో పర్యావరణహిత వస్తువుల విని యోగంపై అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి చిన్నపిల్లలు, విద్యా ర్థులకు వాటిపట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరి రక్షణలో భాగంగా ర్యాలీలో పాల్గొన్న చిన్నారులకు మొక్కలు ఇచ్చి వాటి ప్రా ధాన్యత తెలిసేలా చేయడం, అలాంటి వాటిని పెంపొందించుకునేందుకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ,మారుతున్న జీవన విధానంలో భా గంగా పర్యావరణానికి హానికలిగించే వస్తువులను వినియోగించవద్దని, వా టితో కాలుష్యం రాకుండా చూసు కోవాలని, ఈ విషయంలో సమాజంలోని ప్ర తి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, తద్వారా కాలుష్యం లేని ప్ర పంచంకోసం కృషిచే యాలని పిలుపునిచ్చారు. జిల్లా క్రీడలు, యువజన సర్వీ సుల శాఖ అధికారి శ్రీనివాస్, డీఈవో రవీందర్, డీపీఆర్‌వో వెంకటేశ్వర్లు, ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లయన్ నటరాజ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికా రి వెంకటేశ్వర్లు, పీఈటీ వేణు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా అదృశ్యం.. కేసు నమోదు

గండీడ్: మహిళా అదృశ్యమైన ఘటన మండల పరిధిలోని రుసుంపల్లి గ్రామ వడ్డే గుడిసెలలో చోటుచేసుకుంది. ఎస్సై సైదయ్య కథనం ప్రకారం వడ్డే గుడిసెలకు చెందిన వల్లెపు మంగమ్మ మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఇంటి నుంచి వెళ్లి రాత్రి వరకు తిరిగి రాలేదు. చుట్టుపక్కల బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లభించలేదని కొడుకు శ్రీకాంత్ ఫిర్యాదు మేర కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాధిత కుటుంబాలను అందుకుంటాం

• ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట : వివిధ కారణాలతో అనారోగ్యానికి గురైన కుటుంబాలను ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన శేఖర్ ఇటీవల రోడ్ ప్రమాదానికి గురై హాస్పిటల్‌లో చేరారు. ఈ విషయాన్ని సోదరుడు ధనుష్ దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి సమాచారం చేరవేసి మెరుగైన వైద్యం కోసం ఎల్వోసి కావాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి హైదరాబాద్ పంజాగుట్టలోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం లక్ష విలువ గల ఎల్వోసి కాపీను మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఆలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : ఈ నెల 17 నుంచి 23 వరకు ప్రత్యేక గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గోపాల్ పేట మండలం చెన్నూరు గ్రామపంచాయతీ వెనికి తండాను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. తండాలో ని మురుగు కాలువ చివరలో సోక్ పిట్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. నీరు వృధా కాకుండా భూమిలో ఇంకడం వల్ల పరిసరాల పరిశుభ్రతతో పాటు భూగర్భ జలాలు పెంచేందుకు దోహదపడిన వారమవుతామని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం చెన్నూరు గ్రామ పంచాయతీని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిష్టర్లను పరిశీలించి పిల్లల ఎత్తులు, బరువులు చూసి రిజిష్టర్‌లో రాసిన రికార్డు తో పోల్చి చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రికార్డులు తప్పులు లేకుండా ఉండాలని, ఎత్తులు బరువులు సరిగ్గా తీయాలని అంగన్వాడీ టీచర్‌ను ఆదేశించారు. అంగన్వాడీలోని స్టాక్ ను, రిజిష్టర్‌లను పరిశీలించారు. అనంతరం రచ్చకట్ట పై కూర్చొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న ఓ వృద్ధ మహిళతో మాట్లాడారు. ధరణి పాస్ బుక్ కొరకు వేలి ముద్రలు తీసుకోవడం లేదని కలెక్టర్‌ను మొరపెట్టుకోగా అక్కడే ఉన్న ఆధార్ సెంటర్లో దగ్గరుండి ఆధార్ నవీకరణ చేయించారు. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీ లించి రైతులకు సరైన సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. కూర్చోవడానికి తాత్కాలిక షెడ్ లాంటిది ఏర్పాటు చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య , జెడ్పీటీసీ భార్గవి, ఎంపీడీవో హుస్సేనప్ప , ఏపీఓ నరేందర్ , సర్పంచ్ శేషి రెడ్డి, ఈజీ ఎస్ అడిషనల్ డీఆర్డీఓ కృష్ణయ్య , ఎస్ బీ ఎం కో ఆర్డినేటర్ రమేష్ , వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



రెవల్లిలో గ్రామసభ



రేవల్లి : మండలంలోని " చెన్నారం "గ్రామ పంచాయతీలోని రైతు వేదికలో సర్పంచ్ రమేష్ అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. చెన్నారం గ్రామస్తులతో కలిసి ఈ సభలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ రామేశ్వర్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) మధనపూర్ సైంటిస్ట్‌లు రాజేంద్రర్ రెడ్డి, సురేష్, అనిత, భవానీలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్లోలో బాగంగా చేపట్టాల్సిన పారిశుద్ధ్య కార్యక్రమంపై మాట్లాడారు. అనంతరం కేవీకే సైంటిస్ట్‌లు వేసవిలో దుక్కులు ఎలా ప్రిపేర్ చేసుకోవాలి.. అదేవిధంగా భూ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. హెల్త్ కార్డులపై వివరించారు. పచ్చిరొట్ట ఎరువులు వేసుకుని పంట దిగుబడి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బాల్‌రాజు, శాంతయ్య,నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

వీపనగండ్ల : మండల కేంద్రంలో మండల మహిళా సమైక్య కార్యాలయం ఎదుట వీవోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న సమ్మె బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు బాల్లీశ్వరయ్య మాట్లాడుతూ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని , ఉద్యోగ భద్రత , కనీస వేతనం రూ. 26వేలు, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో వీవోఏల సంఘం మండల ప్రధానకార్యదర్శి నాగన్న, వీవోఏలు కొమ్ము రవి, రామస్వామి,ప్రసాద్ , సత్యం ,నాగలక్ష్మి , వరలక్ష్మి , రేణుక తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



వీపనగండ్ల : కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గోపాల్ దిన్నే సర్పంచ్ విజయ్ కుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని గోపాల్ దిన్నే గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 18సంవత్సరాలు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేయించు కోవాలని, అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, ఆపరేషన్లు చేయ నున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో ఏడు రోజుల పాటు కార్యక్రమం కొనసాగుతుందని, గ్రామ ప్రజలందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ కురుమయ్య , క్యాంపు ఆఫీసర్స్ డాక్టర్ భాగ్యశ్రీ, సునంద, ఏఎస్ఎం రామేశ్వరమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు వగాహన సదస్సు

రేవల్లి : మండలంలోని చీర్కపల్లి , కేశంపేట గ్రామాలలో రెండో విడుత గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి లబ్ధిదారుల లిస్టులోని పేర్లను చదివి వినిపించారు. అలాగే ఈ స్కీంలో లబ్ధిదారుని వాటా కట్టే విధానం పై లబ్ధిదారులకు సూచించారు. వర్చువల్ అకౌంట్ అనేది ఒక్కొక్క లబ్ధిదారునికి ఒక్కో నెంబర్ క్రియేట్ అవుతుంది. లబ్ధిదారుడు తన వాటా కట్టే సమయంలో జాగ్రత్త వహించాలని కోరారు.



సమస్యలను పరిష్కరించాలి



పానగల్ : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని మండల కన్వీనర్ రాజాగౌడ్ అన్నారు. ఐకేపీఏపీఎంలు చేపట్టిన సమ్మె 31 రోజు చేరింది బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో తమ సమస్యను పరిష్క రించాలని కోరుతూ ఐకేపీ ఏపీఎంలు నిరసన తెలుపుతూ ర్యాలీగా వచ్చి మండల ఏపీఎం శుక్రునాయక్‌కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జరిగిన సమ్మెను ఉద్దేశించి మండల కన్వీనర్ రాజాగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 31 రోజులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా ప్రభుత్వానికి వివిధ రూపంలో నిరసన కార్యక్రమం చేపడుతుంటే ప్రభుత్వానికి నిమ్మకు నెరెత్తినట్లు వివరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యను పరిష్కరించాలని కోరారు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పాన్గల్ మండల్ ఏపీఎం శుక్రు నాయకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ఐకేపీ వీఓఏలు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం..

• ప్రమాదభరితంగా విద్యుత్ తీగలు



రేవల్లి : మండలంలోని తలుపునూరులో విద్యుత్ తీగలు , స్తంభాలు ప్రమాద భరితంగా కిందకు వేలాడుతున్నాయి. గ్రామంలో రహదారిలో ఉన్న విద్యుత్ స్తంభాల మధ్య ఉన్న తీగలు ఏవైనా భారీ వాహనాలు వస్తె వాటికి తాకుతున్నాయి. మంగళవారం తలుపునూరు గ్రామంలో ఐకేపీ వరి కొనుగోలు కేంద్రానికి 500 వడ్ల సంచులను లోడ్ చేసుకొని వెళుతుండగా గ్రామ రహదారి గుండా ఎల్టిలైన్ కరెంట్ తీగలు లారీలో గల వడ్ల సంచులను తాకి నిప్పు రాజుకుంది. దీంతో చుట్టుపక్కల వారు నీరు చల్లి మంటను అదుపుచేశారు. లారీ డ్రైవర్ చురుకుగా వ్యవహరించి లారీని వెనకకు తీసుకెళ్లి నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంకా ఎదైనా పెద్ద ప్రమాదం జరగకముందే తీగలను సరి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ నరేందర్‌రెడ్డికి తెలుపగా గతంలో ఇక్కడ ఇబ్బందులు ఉన్నట్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అయినా వారు స్పందించడం లేదు అని సర్పంచ్ పేర్కొన్నారు. ఐకేపీ వరి కొనుగోలు కేంద్రం వారిని వివరణ అడుగగా ప్రతి లారీ కరెంటు తీగలను తాకుతుందని ఓవర్ లోడ్ వేయలేదని అన్నారు. ఎందుకు కరెంటు అధికారులు పట్టించుకోవడం లేదని ప్రశ్నించగా వారి నిర్లక్ష్యంతో వచ్చే నష్టాలు మాకు ప్రమాదంలో పడుతామనే భయాందోళనకు గురవుతున్నామని గ్రామస్తులు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి ప్రమాదాలు జరగక ముందే వాటి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

విద్యుత్ అంతరాయం

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండలాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆత్మకూరు విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూరాల 220 కేవీ సబ్ స్టేషన్లో మరమ్మతుల పనులు ఉన్నందున విద్యుత్ సరఫరా నిలుపుదల ఉంటుందని,విద్యుత్ వినియోగదారులు సహకరి ంచాలని కోరారు.

గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రదానం

పెద్దమందడి : పెద్దమందడి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు ముగిశాయి. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గెలుపొందిన జట్లకు బహుమతులను తాహసీల్దార్ సంధ్య, ఎంపీడీవో అఫ్జల్‌లు ప్రదానం చేశారు. వాలీబాల్ మొదటి బహుమతి చిన్న మందడి, రెండో బహుమతి పెద్దమందడి ఖోఖో మొదటి బహుమతి చికరిచెట్టుతండా, రెండవ బహుమతి బలిజపల్లి, కబడ్డీ మొదటి బహుమతి జగత్ పల్లి, రెండవ బహుమతి అనకాపల్లి తండా, రన్నింగ్ 100 మీటర్స్ మొదటి ఎస్. నరేష్,రెండొవ బహుమతి జె. నరేష్, 400 మీటర్స్ మొదటి బహుమతి బీచిపల్లి. రెండవ బహుమతి శ్రీశైలంలకు ప్రదానం చేశారు. గెలుపొందిన జట్లు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.



ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ కనీస వ్యాయామం, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం రూమ్ నెంబర్ 202 లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మూడు రోజుల పాటు ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలక్రమంలో ఉదయం లేచినప్పటి నుండి ప్రతి ఒక్కరూ పనులలో నిమగ్నమై పోతున్నారని, సరైన వ్యాయామం లేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. అధికారులు ఎక్కువ సేపు కూర్చొని పని చేయడం సరైన వ్యాయామం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందన్నారు. అందుకే ఉదయాన్నే కనీస వ్యాయామం చేయడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఉద్యోగులకు భవిష్యత్తులో రావచ్చు అనే వ్యాధులను ముందే గుర్తించేందుకు ఈ రోజు నుండి (3) రోజులు వైద్య శాఖ ద్వారా రక్త నమూనాలు సేకరించి 54 రకాల వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. బి.పి. షుగర్ లాంటి పరీక్షలు సైతం నిర్వహించి అనుభవజ్ఞులైన వైద్యుల ద్వారా వైద్య చికిత్సలు చేయడం జరుగుతుంది. ఉద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ రోజు మొత్తం 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఇతర జిల్లా అధికారులు పరీక్షలు చేయించుకున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రవిశంకర్ తెలిపారు.



ఆధార్ను నవీకరణ చేసుకోవాలి

ఆధార్ కార్డు పొంది పది సంవత్సరాలు పూర్తయిన వారందరూ తమ ఆధార్ కార్డు ను నవీకరణ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే చాలా మంది తమ చిరునామాలు, ఫోన్ నెంబర్లు మారి ఉంటాయని అలాంటి వారు సైతం తమ ఆధార్ కార్డును నవీకరించుకోడం మంచిదన్నారు. ఆధార్ కార్డు నవీకరణ కొరకు జిల్లాలో చాలా చోట్ల మీసేవ కేంద్రాల్లో ఆధార్ సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఆధార్ నవీకరణ కు ఒక ఫారం తీసుకొని మార్పు చేయాల్సిన వివరాలు తప్పులు లేకుండా పూరించి గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని ఆధార్ కేంద్రానికి స్వయంగా వెళ్లి నవీకరించుకోవచ్చు. చిరునామా మార్పు కోరుకునే వారు అందుకు సంబంధించిన ప్రూఫ్ జిరాక్స్ ప్రతిని జతపరచవలసి ఉంటుంది. ఆధార్ పొంది 10 సంవత్సరాలు దాటిన వారు, ఇతర మార్పు చేర్పులు చేయించుకో దలచిన వారు తమ ఆధార్ కార్డు నవీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని తెలియజేశారు.



పరిశుభ్రత పాటించాలి

సమీకృత కార్యాలయం సముదాయంలో ఏ శాఖకు సంబంధించి ఆ శాఖ కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. బుధవారం ఉదయం సమీకృత కలెక్టరేట్ లోని కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శనివారము కార్యాలయాన్ని శుభ్రం చేసుకోవడానికి క్లీన్ అండ్ గ్రీన్ డేగా ఉపయో గించుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి కార్యాలయంలో వైట్ బోర్డు పెట్టుకోవాలని దానిపై ముఖ్యమైన సమావేశ తేదీలను రాసి పెట్టుకోవాలని సూచించారు. ప్రతి టేబుల్ పై అధికారి పేరుతో పాటు హోదా తో కూడిన బోర్డు ఉండాలని సూచించారు. అధికారుల టేబుల్ లను శుభ్రంగా ఉంచుకొని అనవసరమైన పేపర్లు లేకుండా ప్రతి టేబుల్ పై ఒక చిన్న మొక్క ఉండే విధంగా చూడాలన్నారు. కార్పొరేట్ కార్యాలయాలకు దీటుగా ప్రభుత్వ కార్యాలయాలు ఉండాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. వేణుగోపాల్, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి, అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే ..
కేసు నమోదు : డీఎస్పీ




ఆత్మకూర్ : అమరచింత పట్టణ కేంద్రంలో వనపర్తి జిల్లా డీఎస్పీ ఆనంద్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. రైతులకు నాసిరకం విత్తనాలు విక్రయిస్తే షాపు యజమానులపై పిడియాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశా నుసారం చేపట్టినట్లు పేర్కొన్నారు. అమ్మకాల నిలుపుదల వ్యవసాయ అధికారి అమరచింత పట్టణంలో మూడు ఫర్టిలైజర్ షాపులను పరిశీలించినట్లు వాటిలో స్టాక్ బోర్డు నందు వివరాలు సక్రమంగా రాయనందున అమ్మకాలు నిలుపుదల చేసినట్లు వ్యవసాయ అధికారి వినయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ దామోదర్, ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కేఎస్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



పెద్దమందడి : బైక్ పై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్ద మందడి పరిధిలోని మోజేర్ల గ్రామంలో మంగళ వారం రాత్రి చోటు చేసుకుంది. పెద్దమ ందడి ఎస్సై హరిప్రసాద్ కథనం ప్రకారం.. మోజెర్ల గ్రామా నికి చెందిన నెల్లి కృష్ణయ్య(39) మంగళ వారం రాత్రి పెద్దమ ందడి నుంచి మోజర్ల వైపు బైక్ పై వస్తుండగా మోజర్ల శివారులో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన పడి అక్కడికక్కడే మృతి చెందాడని కృష్ణయ్య భార్య రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లా హాస్పిటల్ లో పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడికి భార్యతో పాటు ఒక పాప ఒక బాబు ఉన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
గురువారం 18 మే 2023



ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ పరీక్ష



నవతెలంగాణ- కందనూలు

జిల్లాలో నేడు నిర్వహించిన పాలీసెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని పాలీసెట్ జిల్లా కో-ఆర్డినేటర్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3142 విద్యార్థులకు గాను 2958 మంది విద్యార్థులు పాలిసెట్ పరీక్షకు హాజరయ్యారని 185 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు తెలిపారు. హాజరైన వారిలో 1503 మంది బాలురు 1455 మంది బాలికలు హాజరైనట్టు తెలిపారు జిల్లా కేంద్రంలో మొత్తం 8 పరీక్షా కేంద్రాలలో బిజినపల్లి మండలం పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్షా కేంద్రంలో ప్రశాంతంగా విద్యార్థులు పరీక్షలు రాసినట్టు తెలిపారు. పరీక్షలను నాగర్‌కర్నూల్ బిజినపల్లి మండల తాసిల్దార్లు భాస్కర్, అంజిరెడ్డిలు ఎప్పటికప్పుడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మహబూబ్నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి వచ్చిన స్పెషల్ అబ్జర్వర్ జగదీష్ కుమార్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్టు తెలిపారు. జిల్లా కేంద్రంలోనూ మరియు పాలెంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష సజావుగా నిర్వహించినందున అందుకు సహకరించిన రెవెన్యూ పోలీసు, విద్యాశాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు కో-ఆర్డినేటర్ కమర్షి షాజహాన్ సుల్తానా తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ వర్క్యాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

నూతన భవనం ప్రారంభోత్సవం



నవతెలంగాణ -బిజినేపల్లి

మండలంలో పాలెంలో వ్యవసాయ కళాశాల నూతన భవనం రూ. 29 లక్షల వ్యయంతో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, ఎంపీ రాములు చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ శాఖ మంత్రి విద్యార్థులకు కావాల్సిన వస తుల గృహకళాశాల భవన నిర్మాణంలో తను ముఖ్యమంత్రితో మాట్లాడి కళాశా ల భవన నిర్మాణానికి కావాల్సిన నిధులను ఏర్పాటు చేశారు. నూతన పరిశో ధన వైపు మళ్లించి రైతులకు కావాల్సిన నూతన వంగడాలను కనుక్కొని రైతు లకు ఉపయోగపడాలని తెలియజేశారు. రానున్న రోజులలో ఉద్యోగ కల్పనతో విద్యార్థులకు అందించడంలో అందించడంలో కృషిచేస్తానని అన్నారు. అదే విధంగా పాలం కళాశాలలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కళాశాలను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యార్థులు శాస్త్రవేత్తలు నేల సారాన్ని కాపాడుటంలో బాధ్యతగా భావించి అటువైపు పరిశోధనలు ప్రారంభించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రైతులకు సరియైన పౌష్టిక ఆహారం లభించడం లేదని వాటికి కావాల్సిన సలహాలను తెలుపుతూ న్యూట్రిషన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు పంట మార్పిడి విధానం తెలియజేస్తూ లాభసాటి వ్యవసాయాన్ని నేర్పించాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ మోతిలాల్, మార్కెటింగ్ చైర్మన్ కురుమయ్య, మండల అధ్యక్షుడు పి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ మాధవి, గోవిందులావణ్య, సర్పంచ్ రఘుమారెడ్డి, ఎంపీటీసీ ఖానాపూర్ వర్సిటీ అధికారులు డాక్టర్ సుధీర్‌కుమార్, అసిస్టెంట్ డీన్, ప్రొఫెసర్ పుష్పవతి, ఏడీ ఆర్ డాక్టర్ మల్లారెడ్డి, కేవీకే ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ టి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఐకి సన్మానం



నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పార్థసారథి గౌడును కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు బుధవారం సాయంత్రం స్టేషన్ ఆవరణలో ఘనంగా సన్మానించారు. యువజన విభాగం తాలూకా అధ్యక్షుడు రాపోతు అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో సీఐకి శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ.. కల్వకుర్తి ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

వంగూరు: కల్వకుర్తి వెంకటరమణ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ శరత్ వీరమల్ల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఉమ్మాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచితవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ అంజి పాల్గొని ప్రారంభించారు. డాక్టర్లు శరత్, రంజిత్ బీపీ, షుగర్ నరాల వివిధరకాల మరిన్ని టెస్ట్‌లో నిర్వహించి సుమారుగా 200మందికి టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, బాలింగయ్య, సుధాకర్, బాలస్వామి, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టపానలో ఎమ్మెల్సీ



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

పట్టణంలోని ఝాన్సీ లక్ష్మీబాయి రోడ్‌లో శివాలయం పునర్నిర్మాణంతో పాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా శివాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు శివాలయం పునర్నిర్మాణం చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం దేవాలయం నిర్వాహకులు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు మాజీ సర్పంచులు సుదర్శన్ రెడ్డి ఆనంద్ కుమార్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిన్న రాంరెడ్డి, ఎజాస్, గోరేటి శ్రీనివాసులు, పడకంటి వెంకటేష్ పాల్గొన్నారు.



తెలకపల్లిలో..

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఎంపీపీ

నవతెలంగాణ - తెలకపల్లి

క్రీడల వల్లనే సంపూర్ణ ఆరోగ్యం శారీరక దారుఢ్యం మానసిక ప్రశాంతతలు ఏర్పడతాయని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 టోర్నమెంట్ లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి వచ్చిన క్రీడాకారులతో మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ పోటీలను గ ఎంపీపీ కొమ్ము మధు ప్రారంభిం చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి క్రీడలు ఆడాలని సూచించారు అనంతరం మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విజేతలను ఒక్కో క్క క్రీడా విభాగం నుంచి ఒక్కొక్క టీంను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకి పంపనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ ఎంపీవో వెంకట్ ఎంఈఓ చంద్రుడు నాయక్ ఎస్సై ప్రదీప్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు పంచాయతీ కా ర్యదర్శులు, మండల సిబ్బంది అన్ని గ్రామ పంచాయతీల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ యూనిట్లను గ్రౌండింగ్ చేయాలి

- అదనపు కలెక్టర్ యస్. మోతీలాల్
- ఉపాధి కల్పన పెంపొందించుటకు బ్యాంకర్లు సహకరించాలి
- వ్యవసాయ రుణాల సంఖ్య పెంపొందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- పెండింగ్ వీధి వ్యాపారుల రుణాలు త్వరితగతిన అందించాలి
- రైతు రుణాలను రెన్యూవల్ చేసుకునేలా అవగాహన కల్పించాలి
- ఆయిల్ ఫాం సాగు ప్రోత్సాహకానికి బ్యాంకర్లు సహకరించాలి
- మహిళా సంఘాల రుణాలు లక్ష్యాలను ప్రతిమాసం పూర్తి చేయాలి

నవతెలంగాణ- కందనూలు



జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ సబ్సిడీ యూనిట్ల గ్రౌండ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోతిలాల్ సంబంధిత అధికారులను బ్యాంకర్లను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ల రుణాలు, ఆర్థిక అక్షరాస్యత, ఇతర అంశాలపై బుధవారం డీసీసీ డీఎల్ఆర్సీ సమీక్షా సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, దానికి సంబంధించిన పురోగతి తదితర అంశాలను లీడ్ బ్యాంక్ మేనేజర్ వివరించారు. ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన సహకారం బ్యాంకింగ్ రంగం అందించాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని అదనపు కలెక్టర్ కోరారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రూ.4348 కోట్ల రుణం మంజూరి చేయడం లక్ష్యం కాగా ఇప్పటివరకు చివరి వరకు రూ.2709 కోట్లు 62.32శాతం రుణాలు రైతులకు అందించామని అధికారులు తెలిపారు. రైతులకు రుణ లక్ష్యాలు చేరుకోవడంలో మరింత పురోగతి సాధించాల్సి ఉందని, రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశంపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు రుణాలు మంజూరు లక్ష్యాల చేరుకో కపోవడం పై బ్యాంకుల వారిగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. వ్యవసాయ, ఉన్నత విద్యా కోసం విద్యా రుణాలను అందించి బ్యాం కర్లు ప్రోత్సహించాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఉన్నతస్థాయికి చేరుకునేలా ప్రభుత్వం అందించే స్వశక్తి సంఘాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. మన జిల్లాలో 2022-23 సంవత్సరానికి గాను మహిళా సంఘాల రుణాలకు రూ. 465.43 గాను 9671 స్వశక్తి సంఘాలకు రూ.466.47 కోట్లు రుణాలు 100.22 శాతం అందించామని, అధికా రులు తెలిపారు. గ్రామీణ ప్రాం తంలో మహిళా సంఘాలకు రుణ లక్ష్యం చేరుకోవాలని, ప్రస్తుత సంవత్సరం 12030 సంఘాలకు అధిక శాతం రుణం అందించడం లక్ష్యం పెట్టుకొని ప్రణాళికాబద్ధంగా ప్రతి మాసం లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలపై సమీక్షిస్తూ యూనిట్ల సబ్సిడీ విడుదల అయినప్పటికి ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేసిన వారి యూనిట్లను గ్రౌండ్ చేసేలా బ్యాంకర్లు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. యువతకు స్వయంఉపాధి పెంపొందించడానికి జిల్లాలో డిజిటల్ పేమెంట్స్ అధికంగా వుండేలా చుడాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడానికి బ్యాంకులు అవసరమైన చర్య లు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో చిన్న మరియు సూక్ష్మ పరిశ్రమలకు సహకారం అందించాలని తెలిపారు. జిల్లాలో అర్హులై దరఖాస్తు చేసుకున్న వీధి వ్యాపారులకు రుణం మంజూరు చేసి నగదు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో యూనియన్ బ్యాంక్ డీజీఎం ఆర్ సత్యనారాయణ, డీఎం నాబార్డ్ అఖిల్, ఆర్బీఐ ఎల్డీవో డెబోజిత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, జిల్లా పరిశ్రమల అధికారి రవి కిరణ్, పీడీడీఆర్డీఏ నర్సింగరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వ ర్లు, డీఈవో గోవిందరాజులు బ్యాంకరు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పట్టణంలో పర్యటన

- ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి

నవతెలంగాణ- కల్వకుర్తి



మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకే పట్టణంలో పర్యటిస్తున్నానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మునిసిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో బుధవారం ఉదయం ఆయన మార్నింగ్ వాక్‌లో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా రెండవ వార్డులో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ప్రజలు వివిధ సమస్యలతో సతమతమవు తున్నారని వారి సమస్యలు పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యా రన్నారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో వివిధ సామాజిక సేవా కా ర్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. సమస్యల పరిష్కారానికి ఐక్యత ఫౌండేషన్ ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతుల అందజేత



వతెలంగాణ - తిమ్మాజిపేట

తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలని సంకల్పంతో సీఎం కప్ క్రీడలను ప్రారంభించింది. అందులో భాగంగానే బుధవారం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలను వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ తాసిల్దార్ సరస్వతి ఎంపీడీవో కరుణశ్రీ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ పలువురు ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. నేటి వరకు మండల స్థాయి పోటీలు నిర్వహిస్తారు. ఇందులో విజయం సాధించిన క్రీడాకారులను జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొనడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసులు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగుప్రదీప్ ఎస్సై శంషోద్దీన్, నాయకులు స్వామి అయూబ్ ఖాన్ పీఈటీలు క్రీడాకారులు పాల్గొన్నారు.

వట్టెం గ్రామాన్ని సందర్శించిన చరిత్ర బృందం

నవతెలంగాణ -బిజినేపల్లి



తెలంగాణ సాహిత్య అకాడమీ, ఉన్నత విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మన ఊరు- మన చరిత్ర అనే ప్రాజెక్టులో భాగంగా జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ తన బృందంతో కలిసి వట్టెం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని పెద్దలను కలిసి మాట్లాడారు. ఒకప్పుడు అక్కడ మంగలపల్లె అనే గ్రామం ఉండేది. దీనికి దగ్గరలో లింగాపురం అనే గ్రామం ఉండేది. వీటి పాలకులైన రెడ్డి రెడ్డి పాపిరెడ్డి లింగాపురం గ్రామాన్ని బ్రాహ్మ ణులకు అగ్రహారంగా ఇచ్చాడు. పాపిరెడ్డి కొడుకు రామారెడ్డి అక్కడ ఒక చెరువు ను తవ్వించాడు. దానికి రామన్న చెరువు అని పేరు ఉంది. ఈ గ్రామం చిత్తడిగా ఉండడంతో మంగలపల్లె గ్రామానికి వలస వచ్చి దానికి వట్టెం అని పేరు పెట్టా రు. ఈ గ్రామం హైదరాబాదు నుంచి నాగర్‌కర్నూల్‌కు వెళ్లే దారిలో ఉండడంతో శిస్తును వసూలు చేయడానికి అక్కడ ఒక బంగళాను నిర్మించడం జరిగింది. చుట్టుపక్కల రైతులందరూ ఈ బంగ్లా దగ్గరనే శిస్తును చెల్లించేవారు. శిస్తుకు వట్టం అని మరొక పేరు ఉంది. ఒకప్పుడు గోపాల్ పేట సంస్థానం యొక్క పరి పాలన ఇక్కడినుండే జరిగేది. వట్టెము అంటే మరియొక పరిపాలన కేంద్రము అని అర్థం గలదు. ఈ రెండింటిలో ఏదో ఒక దాని వలన ఈ గ్రామానికి "వట్టెం" అనే పేరు వచ్చింది. వట్టెం దేశ్ ముఖ్‌ల వారసుడైన రణధీర్ రెడ్డిని కలిసి ఆ సంస్థానం చరిత్రను తెలుసుకున్నారు. వీరు కాకతీయుల సేనల నుంచి వివిధ ప్రాంతాలకు వచ్చి చిన్నచిన్న సంస్థానాలను స్థాపించినట్లుగా చెప్పారు. ఈ గ్రామంలో చింతలపల్లి, ఖందవల్లి, సంబరాజు తిరునగరి, పల్లెర్లవారు అనే వంశాలకు చెందిన కవులు ఉన్నారు. వీరిలో తిరునగరి పాప కవి ప్రసిద్ధమైన వ్యక్తి వీరందరూ ఈ సంస్థాన కేంద్రంగా వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారు. ఈ తాలూకాలో మొట్టమొదటిసారిగా వెంకట శేషయ్య ఆధ్వర్యంలో "శ్రీ శివకేశవ గ్రంథాలయ" స్థాపన 1944లో జరిగింది. గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ఏదుల సుదర్శన్‌ను 1947లో నిజాం ప్రభుత్వం అరెస్టు చేయడం జరి గింది. 1947 సెప్టెంబర్‌లో జమలాపురం కేశవరావు ఈ గ్రామానికి రావడం జరి గింది. ఈ కార్యక్రమంలో సభ్యులు నాగరాజు, శివ, రామకృష్ణ, గోవిందు యా దగిరి, మనోజ్, బాలస్వామి, రమేష్, కృష్ణ తేజ, అక్బర్, సందు యాదగిరి, హమీద్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏల నిరవధిక సమ్మె

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల వీవోఎల సంఘం అధ్యక్షులు గండు వెంకటయ్య మాట్లాడుతూ.. తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని గత 31 వ రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకు ట్టినట్లు లేదని తమ సమ్మె ప్రభుత్వానికి కనిపించడం లేదని ఇది ప్రభుత్వాన్ని నిర్లక్ష్యానికి నిదర్శనమని, ప్రభుత్వం ఇలాగే నిరంకుశ ధోరణితో ప్రవర్తిస్తే తాము సమ్మెను ఉధృతం చేస్తామని తమ సమ్మెకు పలు సంఘాల నాయకులు రాజకీయ నాయకులు మద్దతు తెలిపిన ప్రభుత్వానికి వినబడడం లేదని కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గోపా ల్ నాయక్, సావిత్రమ్మ రజని, సురేఖ, కురుమయ్య, రాజు, రమేష్, జగన్, కాశన్న, నజియా, మహేశ్వర మ్మ, తిరుపతమ్మ ,శివమ్మ, శివలీల,ప్రవీణ్, సువర్ణ పాల్గొన్నారు.

తెలకపల్లి : వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు రూ. 26వేలు చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలు బుధవారం 31వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి మహిళా సంఘాలకు వీవోఏలు ఆర్థికంగా, సామాజికంగా సేవలు అందిస్తున్నామని కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏ ల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజీ, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ, రజిత సైదమ్మ భాగ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో..

సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలకు 48 మంది ఎంపిక

- పీడీఎస్ నాగేశ్వరావు



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం కప్ ఆటల పోటీలలో భాగంగా మండల స్థాయిలో రాణించి నైపుణ్యం కల 48 మంది క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని ఫిజికల్ డైరెక్టర్ ఎస్. నాగేశ్వరావు తెలిపారు. బుధవారం నాడు అచ్చంపేట పట్టణంలో మండల స్థాయి క్రీడా పోటీలలో కబడ్డీ, వాలీబాల్, కోకో, అథ్లెటిక్స్, ఆర్చరీ విభాగాలలో బాలురు, బాలికలతో క్రీడాపోటీలను నిర్వహించి నైపుణ్యం గల క్రీడాకారులను జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొనుటకు ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆర్డీఓ పాండు నాయక్, డీటీడబ్ల్యూవో, తాసిల్దార్ జే. కృష్ణయ్యలు ఇట్టి ఎంపికకు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శాంతాబాయి లోక్యానాయక్, జెడ్పీటీసీ సభ్యులు మంత్రియా నాయక్, మున్సిపల్ కమీషనర్ బలరాం నాయక్, పీఈటీలు పోల మల్లయ్య పాండు, జ్ఞానేశ్వరి, భారతి, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు శారీరక ధారుడ్యాన్ని పెంపొందిస్తాయి

- ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

క్రీడలు శరీరధారుడ్యాని పెంపొందిస్తాయని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023 సీఎం కప్పు మండల స్థాయి ఆటల పోటీలను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం కబడ్డీ, వాలీబాల్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు గెలుపు ఓటములు సహజమని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. మండల స్థాయిలో జరిగిన ఈ ఆటల పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన వారిని, గెలుపొందిన వారిని జిల్లా స్థాయి ఆట పోటీలు ఆడేందుకు అర్హతపొందే అవకాశం ఉందని మండల స్థాయిలో జిల్లా స్థాయిలో గెలు పొంది గ్రామాల ,మండలాలకు పేరు ప్రతి ష్టలు తేవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్యయాదవ్, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీటీసీలు రవికుమార్, శశికళ శివశంకర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మదిలేటి, అంజయ్య పీఈటీ బాలు, సిబ్బంది చిన్నయ్య, దేవకమ్మ పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నేత కన్నుమూత

నవ తెలంగాణ- బిజినేపల్లి

సీపీఐ సీనియర్ నేత పార్టీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు ఈర్ల నరసింహ బుధవారం హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. దాదాపు 30 సంవత్సరాలు ప్రజాసేవలో ఉండి అనేక పేదవర్గాల పక్షపాతిగా ఉంటూ ప్రజాసేవచేసి ఎంతోమంది ఆదరభిమానాలు చూడకున్న వ్యక్తి అమ్మ ఎంపీటీసీ గాను మండల వైస్ ప్రెసిడెంట్ గానూ ఉంటూ ప్రస్తుతం వారి సతీమణి ఎంపీటీసీగా కొనసాగుతున్నారు. 17 సంవత్సరాలు ఉమ్మడి జిల్లా సీపీఐ కార్యదర్శిగా పనిచేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఇలా ఎన్నో పోరాటాలు చేసిన ప్రజానేతగా గుర్తింపు పొందారు.

గల్లంతైన హెూంగార్డ్ వెంకటేష్

- బుధవారం నాటికీ లభ్యం కాని ఆచూకీ
- సీసీ పుటేజ్ ఆధారంగా గాలింపు చర్యలు
- పి. వీరబాబు, అమ్రాబాద్ ఎస్సై

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



అమ్రాబాద్ మండలంలో మంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు కోసం విధి నిర్వహణకు వచ్చిన హెూంగార్డు ఆచూకీ లభ్యం కాకుండా పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలిసిన వెంటనే నవతెలంగాణ విలేకరి బుధవారం ఎస్సై వీరబాబును ఫోన్‌లో సంప్రదించగా పోలీస్‌స్టేషన్ ఎస్సై పి. వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేష్ ఈగలపెంట పోలీస్ స్టేషన్‌లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన సందర్భంగా బందోబ స్తుకో సం మన్ననూర్‌లో ఉదయం 7గంటలకు హరితా హెూటల్ వద్ద బందో బస్తు విధులు నిర్వహించిన అనంతరం తోటి సిబ్బందితో మీరు వెళ్లండనని ఆలస్యంగా వస్తానని చెప్పి పంపించాడని తెలిపారు. అదేరోజు సాయంత్రం అయినా భర్త ఇంటికి రాకపోవడంతో ఆందోళన పట్ట వెంకటేష్ భార్యతన భర్త ఇంటికి రాలేదన్న సమాచారాన్ని పోలీసు అధికారులకు తెలిపిన వెంటనే సీఐ ఆదిరెడ్డితో కలిసి గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం ఉదయం మన్న నూర్‌లోని దుర్వాసుల చెరువు వద్దకు హెూంగార్డు వెళ్లినట్లు సీసీపుటేజీలో లభ్యంకాగానే అక్కడి వెళ్లిగాలింపు చర్యలు చేపట్టగా బూట్ల అడుగుజాడలు చెరువు వరకు ఉన్నట్లు లభ్యమవడంతో చుట్టుప్రక్కల, చెరువులో గాలింపు చర్యలు చేపట్టామని బుధవారం నాటికి హెూంగార్డు వెంకటేష్ ఆచూకి లభ్యం కాలేదని తెలిపారు.

ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ఆందోళన

నవ తెలంగాణ -అచ్చంపేట

ప్రియుడి ఇంటి ముందు ప్రి యురాలు ఆందోళన.. చేసిన సం ఘటన పట్టణంలో చోటుచేసు కుంది. బాధితులు తెలిపిన వివరా ల ప్రకారం.. పట్టణంలోని సాయి నగర్‌కు చెందిన అశోక్, మండల పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన బిందు గత కొంతకాలంగా ప్రేమిం చుకుం టున్నారు. కొన్నినెలల క్రితం పెద్దల సమక్షంలో దండలు మార్చేసుకుని వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం బిందు 4 నెలల గర్భిణి కుటుంబ సభ్యుల తో కలిసి మాట్లాడి ఇంటికి తీసుకె ళ్తానని తీసుకెళ్లకుండా మోసం చేశాడని ఆరోపించింది. ఈ విషయం పైన స్థానిక పోలీసులను కలిసిన న్యాయం జరగడం లేదని యువతి ఆరోపించింది. న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేసింది.



ఎల్‌ఓసీ అందజేత



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండలంలోని పూడూరు గ్రామానికి చెందిన శ్రీనుకు రూ.లక్ష 50వేల ఎల్‌ఓసి లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసీ లెటర్‌ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం పట్ల ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, ఎంపీటీసీ శంకర్‌గౌడ్ , బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మికాంత్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం



మరికల్ : మండల కేంద్రంలో మంగళవారం ఉదయం తాహసీల్దార్ రామకోటి, సీఐ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి, మరికల్ ప్రభుత్వ హై స్కూల్ గ్రౌండ్‌లో యువజన క్రీడల అధికారుల ఆధ్వర్యంలో మండలంలోని విద్యార్థులు, యువకులకు వివిధ రకాల క్రీడలు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ తదితర క్రీడా పోటీలను తాహసీల్దార్ రామకోటి, సీఐ శ్రీకాంత్ రెడ్డి , ఎస్సై హరిప్రసాద్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ మాట్లాడుతూ క్రీడలతో దేహదారుఢ్యాం పెరుగుతుందన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించవచ్చు అన్నారు.విద్యార్థులు, యువకులు సీఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీటీలు , గ్రామ సర్పంచ్ కె గోవర్ధన్, జెడ్పి వైస్ చైర్మన్ సురేఖరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస రావు , ఎంపీ టీసీ సీమ గోపాల్, యువక మండల అధ్యక్షులు రవి కిరణ్, కుసూరు రవి కుమార్, రాజేష్, ఉపాధ్యాయులు, యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ చలాన్‌లు చెల్లించాలి : ట్రాఫిక్ ఎస్ఐ



ధరూర్ : పెండింగ్‌లో ఉన్న చలాన్‌లు చెల్లించాలని గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ వాహనదారులకు సూచించారు. బుధవారం పట్టణంలోని రాజీవ్ మార్గ్‌లో పెండింగ్ చలాన్‌లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. పెండింగ్ చలాన్‌ల చెల్లింపునకు గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీఎం,ఆన్‌లైన్, మీసేవాలను ఉపయోగించుకుని చెల్లించవచ్చని సూచించారు. ఎవరు కూడా పైసలు వృథా చేసుకోకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే వేదిక ఎవరూ కూడా ఒక్క పైసా కూడా వృథా చేయాల్సిన అవసరం లేదని వాహనదారులకు సూచించారు.మీ తల్లి దండ్రులు కష్టార్జితాన్ని వృథా చేయకండి అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా తమతమ గమ్యాలకు చేరుకోవాలని అన్నారు. అనంతరం వాహనదారులు వాహనం ధ్రువపత్రాలు, లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబంది జహీరుద్దీన్,రామకృష్ణ,గోపాల్, వాహనదారులు పాల్గొన్నారు.

కూలీలకు అన్నీ సౌకర్యాలు కల్పించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు



నారాయణపేట టౌన్ : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు నీడ, నీరు తదితర సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలప్ప, గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం పేట మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో చెరువు కట్ట దగ్గర జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పభుత్వం వెంటనే పనిచేస్తున్న ప్రదేశంలో కూలీలకు టెంట్లు వేయించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో ప్రథమ చికిత్సలు అందుబాటులో ఉంచాలని అన్నారు. కూలీలతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకానికి గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్ లో 20 వేల కోట్ల నిధులు తగ్గించిందని అన్నారు. అందుకోసం ఉపాధి కూలీలకు సకాలంలో డబ్బులు రావడం లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు ఉపాధి హామీకి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు గత రెండు నెలలుగా కూలీ డబ్బులు రాక చాలా అవస్థలు పడుతున్నారని , వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, కూలీలు లక్ష్మయ్య గౌడ్, కృష్ణయ్య, మొగలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

డీజేల హోరు.. ప్రజలకు బేజారు



ధరూర్ : గద్వాల్: జోగులాంబ గద్వాల జిల్లా వివిధ గ్రామాల్లో మండల కేంద్రాల్లో అర్ధరాత్రి సమ యాల్లో శబ్దకాలుష్యానికి ప్రజలు బేజారవుతున్నారు. అర్ధరాత్రి సమయాల్లో ప్రజ లను ఇబ్బందులకు గురిచేసే విధంగా తెల్లవార్లు డీజే సెట్లు, బ్యాండ్‌ను మోగిస్తూ నిద్ర భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు.. కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కాలంలో అర్ధరాత్రి సమయాల్లో పెళ్లి ఊరేగింపులో ఏర్పాటు చేస్తున్న డీజే సెట్‌తో పాటు బ్యాండ్ వాయిద్యాల వినియోగం అధికమైంది. దీంతో అధిక శబ్దాల కారణంగా ప్రజలతో పాటు వ్యాధిగ్రస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. పిల్లలు నిద్రనుండి మెల్కొంటున్నారు. అసలే ఎండాకాలం ఆరుబయట హాయిగా నిద్ర పోతున్న సమయంలో, పెళ్లి వూరేగింపు, డీజే పెట్టుకొని అర్ధ రాత్రి, తెల్లవార్లు డ్యాన్సులు, చాలా ఇబ్బందులకు గురవు తున్నారు. ఇప్పటికైన అధికారులు డీజే ఇతర వాయిద్య బృందాలు వారు సైతం తప్పని సరిగా సమయపాలన పాటించాల్సి ఉండే విధంగా ఆదేశాలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సుప్రీం కోర్టు మార్గదర్శక సూత్రాలను అనుసరించి రాత్రి పది తరువాత ఎలాంటి సౌండ్స్‌ని వినియో గించడం, వాయిద్యాలను ఉపయోగించరాదు కాని వీటిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల స్థితిగుతులను దృష్టిలో వుంచుకోని రాత్రి 12 గంటల లోపు శుభకార్యములకు, ఊరేగింపులకు డీ.జె , బ్యాండ్ వాయిద్యకారులు, ఆర్థిక కష్టాలను గుర్తించి వినియోగించు కోనేందుకు వెసులుబాటు కల్పిం చినట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇచ్చిన గడువు అనంతరం ఒక్క నిమి షం ఆలస్యం అయిన డీ.జే. సామాను, ఇందుకోసం వినియోగిస్తున్న వాహ నం సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడంతో పాటు, డీజే: యాజమాని, డీజే వినియోగించుకుంటున్న వ్యక్తులపై పోలీస్ కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.శుభకార్యాలకు డీజే, బ్యాండ్ వాయిద్యాలు వినియోగించుకోనే వ్యక్తులకు ముందస్తుగా పోలీసులు నిబంధనలను తెలియపర్చాలని ప్రజలు పేర్కొంటున్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

మాగనూర్ : మాగనూరు ఇన్చార్జ్ అగ్రికల్చర్ ఆఫీసర్ సుదర్శన్‌గౌడ్‌తో కలిసి మాగనూర్ ఎస్సై నరేందర్ మాగనూరు మండలంలోని మాగనూరు, కొత్తపల్లి గ్రామాల్లోని సీడ్స్, ఫర్టిలైజర్ షాపులను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా షాపులలో నాసిరకం విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు,పురుగుల మందులు, లైసెన్సులు, స్టాక్ రిజిస్టార్‌లను తనిఖీ చేశారు. షాపు నిర్వాహకులకు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఎవరైనా నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎవరైనా నాసిరకం విత్తనాలు సరఫరా చేసే దళారులు వారిని సంప్రదిస్తే వెంటనే పోలీ సులకు, అగ్రికల్చర్ అధికారులకు గాని సమాచారం అందించాలని సూచించారు.



ప్రారంభానికి సిద్ధంగా.. కలెక్టరేట్

- **కలెక్టరేట్‌లో కార్యాలయాల కేటాయింపు పూర్తి**
- **సిబ్బందితో కలిసి పరిశీలించిన అధికారులు**

ధరూర్ : గద్వాల జిల్లా సూతన కలెక్టరేట్ భవన సముదాయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. అందులో ఏర్పాటయ్యే ఆయా జిల్లా కార్యాల యాలకు గదులు కేటాయించి, బోర్డులు ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆదే శాలతో ఇటీవల వివిధ శాఖల అధికారులు వారికి కేటాయించిన కార్యాలయాలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. నాలుగు రోజుల క్రితం కలెక్టర్ వల్లూరు క్రాంతి కొత్త కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని.. అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పనుల విభజన చేశారు. ఏక్షణంలోనైనా ప్రారంభోత్సవ తేదీని ప్రకటించే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 20 తర్వాత ప్రారంభోత్సవం జరిగే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. ప్రస్తుతం గద్వాలలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్యాంపు కార్యాలయాన్ని ప్రస్తుతం జిల్లా కలెక్టర్ సముదాయ భవనంగా వినియో గిస్తున్నారు. జిల్లాలో జిల్లా స్థాయి అధికారుల కార్యాలయాలు ప్రజలకు అందు బాటులో లేవని భావించిన ప్ర భుత్వం వాటన్నింటినీ ఒకే సముదాయ భవనంలోకి మార్చి సేవలు అందించాలనే ఉద్దేశంతో కలెక్టరేట్ సమీకృత భవనాలను నిర్మించాలని నిర్ణయించింది. ఆ మేరకు గద్వాలలో పీజేపీ క్యాంపు కార్యా లయంలో 20 ఎకరాలను సేకరించారు. దాదాపు 6 ఎక రాల్లో భవన నిర్మాణం చేపట్టారు. తొలుత రూ.30.88 కో ట్లు అంచనా వ్యయంతో నిర్మాణాలు చేపట్టారు. అంచనా విలువను రూ.52.18 కోట్లకు పెంచారు. సమీకృత భవ నంలో మూడు అంతస్తుల్లో వివిధ శాఖలకు చెందిన 36 జిల్లా స్థాయి కార్యాలయాలను నిర్మించారు. కలెక్టర్ కార్యాలయంతో పాటు, అదనపు కలెక్టర్ల కార్యాలయాలు, విశ్రాంతి హాలు, వీడియో కాన్ఫరెన్స్ హాలుతో పాటు మొదటి, రెండో అంతస్తుల్లో జిల్లా స్థాయి అధికారుల కార్యాలయాల నిర్మాణాలను పూర్తి చేశారు. కలెక్టరేట్ భవనం పక్కనే ముఖ్య అధికారులు నివాసం ఉండేందుకు 8 నివాస భవనాలు నిర్మించారు. సేకరించిన మొత్తం భూమిలో 60 వేల చదరపు గజాల్లో సివిల్ నిర్మాణాలను పూర్తి చేశారు.

గ్రౌండ్ ఫ్లోర్‌లో.. కలెక్టర్ కార్యాలయం, జిల్లా పౌరసంబంధాల శాఖ, జిల్లా కోశాధికారి కార్యాలయం, స్ట్రాంగ్ రూం, జిల్లా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్, జిల్లా వికలాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ జిల్లా కార్యాలయం.

మొదటి అంతస్తులో.. జిల్లా వ్యవసాయ శాఖ, ఆత్మ కార్యాలయం, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ, మత్స్య, జిల్లా ముఖ్య ప్రణాళిక, భూగర్భ జల, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమం, ఎస్సీ కార్పొరేషన్, సహకార శాఖ, ఇంటర్మీడియేట్ కో ఆర్డినేటర్, జిల్లా విద్యాశాఖ, జిల్లా పంచాయతీ, ఈఈ మిషన్ భగీరథ (ఇంట్రా) డివిజన్ కార్యాలయం, ఈఈ మిషన్ భగీరథ (వాటర్ గ్రిడ్) డివిజన్ కార్యాలయం, జిల్లా చేనేత, జౌళిశాఖ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య వైద్య శాఖ కార్యాలయం.



రెండో అంతస్తులో.. జిల్లా పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల శాఖ మేనేజర్ కార్యాలయం, మార్కెటింగ్ శాఖ, లీగల్ మెట్రాలజీ, ఆడిట్ కార్యాలయం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ), నీటి పారుదల శాఖ, రోడ్లు, భవనాల శాఖ, ప్రొహిబిషన్, ఎక్సైజ్, అటవీ, పరిశ్రమల శాఖ, భూగర్భ గనులు, జిల్లా కార్మిక శాఖ కార్యాలయం.

22నుంచి సీఎం కప్ క్రీడలు : కలెక్టర్

ధరూర్ : సీఎం కప్ -2023 జోగులాంబ గద్వాల జిల్లాలో స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 24 వరకు సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొ నాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో డిస్ట్రిక్ట్ లెవెల్లో కమిటీ మెంబర్స్‌తో పాటు డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే అభ్యర్థుల వయసు 15 నుంచి 36 సంవత్సరాల వయసు కలిగి జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ ఆధార్ కార్డు కలిగి ఉన్న పురుషులు , మహిళలు ఈ పోటీలకు అర్హులని పేర్కొన్నారు. అథ్లెటిక్స్, ఫుట్ బాల్, కబడ్డీ , ఖోఖో, వాలీబాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్‌లలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 12 మండలాల్లో ఈ పోటీలు నిర్వహించడంతో పాటు పోటీలకు కోచ్‌లనుఏర్పాటు చేసినట్లు వివరి ంచారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ పోటీలకు ఆర్డీఓ, డీఆర్ డీ ఏ , డీఏ ఓ , డీపీఓ, డీఈ ఓ , డీఐ ఓ అధికారుల సహాయ సహకారాలతో ఈ పోటీలు నిర్వహించాలని అన్నారు. క్రీడలకు సంబంధించి సమయపాలన పాటించాలన్నారు. జిల్లా స్థాయిలో క్రీడా పోటీలకు సంబంధించి ఎంతమంది పాల్గొంటున్నారని జాబితా తయారు చేసి పంపాలన్నారు. మహిళలు , పురుషులు తప్పనిసరిగా ఈ పోటీలలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికీ సర్టిఫికెట్లు , మెమొంటోలు ఇవ్వాలని అన్నారు. వాలీబాల్ ప్రారంభం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేయించాలని , వేసవి కాలం ఉన్నందున ఉదయం , సాయంత్రం పోటీలు నిర్వహించాలని అన్నారు. ఈ పోటీల్లో అంగన్వాడీ టీచర్లు , ఎస్‌హెచ్‌జీ గ్రూప్ మహిళలు , పురుషులు ఈ క్రీడా పోటీలలో 100శాతం పాల్గొనే విధంగా చూడాలన్నారు.అధికారులు , ప్రజా ప్రతినిధులు కలిసి సీఎం కప్ -2023 క్రీడ పోటీలను విజయవంతం చేయాలని అన్నారు. బ్యాడ్మింటన్ , బాస్కెట్బాల్ , బాక్సింగ్, హ్యాండ్ బాల్ స్విమ్మింగ్ ,రెజ్లింగ్ , ఈ ఆరు (6) రకాల పోటీల్లో పాల్గొన్న దలచిన మహిళలు , పురుషులు తేది: 19న సాయంత్రం 5 గంటల వరకు వ్యక్తిగతంగా గాని, ఫోన్ ద్వారా గాని ఈ నెంబర్ కు (9440081152) తమ తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ , ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రమేష్ బాబు , డీ ఈ ఓ సిరాజుద్దీన్ , పరిశ్రమల శాఖ అధికారి యాదగిరి , సీఐ చంద్రశేఖర్ , సంబందిత అధికారులు తదితరులు, పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు

- **నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్**

ధరూర్ : నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం కొత్తపల్లి, తుర్క వారి పల్లె, తెలుగు వారి పల్లె, లత్తి పురం, బీరెల్లి, అనంతపురం గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి వరి కొనుగోలు చేసే ప్రక్రియలో భాగంగా రైతులను నిట్టనిలువునా దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు. తరుగు పేరుతో రైతులను దోపిడీ చేయడమే కాకుండా పేరుకే మహిళా సంఘాలు కొంటున్నాయని, వాస్తవానికి అధికారిక పార్టీ నాయకులు కొనుగోలు చేస్తూ హమాలీ పురుకొన తదితర విషయాల్లో దోపిడీ చేయడమే కాకుండా కనీస సౌకర్యాలు కల్పించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బస్తాకు మూడు కేజీల చొప్పున క్వింటాలుకు 7.5 కేజీల తరుగు తీస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పక్కనున్న నియోజకవర్గాల్లో ఎలాంటి తరుగు లేకుండా వడ్లను సేకరిస్తుంటే జోగులాంబ గద్వాల జిల్లాలో మాత్రం యదేచ్ఛగా తరుగు పేరుతో దోపిడీ చేస్తూ, మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలు ఇవ్వకుండగా అధికారిక పార్టీ నాయకులు కొంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. రైతుల నుంచి సేకరించిన వడ్లను మిల్లర్ల దగ్గరికి తీసుకెళ్లిన తర్వాత మళ్లీ తరుగు తీస్తామని, లేకుంటే మీ వడ్లను తీసుకెళ్లండి అని రైతులని ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే పౌరసరఫరాల శాఖ ఈ సమస్యపై స్పందించి దోపిడీని ఆపకపోతే నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడమే కాకుండా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఆలంపూర్ నాయకుడు నాగేష్ యాదవ్, అడవి ఆంజనేయులు, గోపాల్ , వెంకట్రాములు, భూపతి నాయుడు, సుదర్శన్, అంజి పాల్గొన్నారు.



నర్వ పీఏసీఎస్‌లో 'గోల్‌మాల్'

- **కొనుగోలు చేసిన దానికంటే 15వందల బస్తాల తేడా**
- **విచారణ చేపట్టాలని డిమాండ్.**
- **మిల్లర్ల ఫిర్యాదుతో వెలుగుచూసిన వైనం**

నర్వ : నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో మిల్లర్లు కొనుగోలు చేసిన వరి ధాన్యంలో భారీగా గోల్‌మాల్ చోటు చేసుకుంది.నర్వ సొసైటీ పరిధిలో ఇంతవరకు లక్ష యాభై నాలుగు వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని సీఈ ఓ ఉదయ్‌కుమార్ తెలిపారు.కొనుగోళ్లలో దాదాపు 1500 బస్తాలు తేడా వచ్చినట్లు గుర్తించామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బిల్లులను నమోదు చేసే సమ యంలో మిల్లర్లు ఇచ్చిన రిపోర్టుకు సొసైటీ దగ్గర ఉన్న రిపోర్టుకు తేడా చూపడంతో అక్రమాలు వెలుగు చూశాయి. నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో సంబంధిత మిల్లర్లు ఫిర్యాదు చేయడంతో జరిగిన అక్రమాలు బయటపడ్డాయి. దాదాపు 8 మంది రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోలులో 1500 బస్తాలు అధికంగా విక్రయించినట్లు రికార్డులు నమోదు అయ్యాయి. కొనుగోలు చేసిన ధాన్యానికి మించి లెక్కలు చూపడం పలు విమర్శలకు తావిస్తోంది. లక్షల్లో అవకతవకలు జరగడంతో ఒక రైస్ మిల్లుకు సంబంధించినవి ఇంతా తేడా చూపితే ఇంకా మిగితా మిల్లులో ఎంత అవకతవకలు జరిగాయో నని రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రైతుల ద్వారా నేరుగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని పీఏసీఎస్ అధికారులు నేరుగా రైస్ మిల్లులు కేటాయించే క్రమంలో కార్యాలయంలో ఉన్న స్టాక్ రిజిష్టర్ లో తప్పుడు లెక్కలు నమోదు చేయడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా రైతులతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మరికల్ లో ఉన్న సాయి బాలాజీ పారా బాయిల్డ్ రైస్ మిల్లుకు తరలించడంతో మిల్లు యజమాని విస్తూ పోయాడు. ఏకంగా 15వందల వరి ధాన్యం బస్తాలు తక్కువ రావడంపై సంబంధిత అధికారులకు మిల్లు య జమాని ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఒక్క రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యంలో రూ లక్షల్లో అవినీతి జరిగితే మిగితా రైస్ మిల్లులు సంగతి చెప్పనవసరం లేదు. దీనిపై సంబంధిత అధికారులు విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు పాలకవర్గ సభ్యులు డిమాండ్ చేశారు.



విచారణ చేస్తున్నాం..

కొనుగోళ్లలో జరిగిన అవకతవగలపై విచారణ చేస్తున్నాం. కొనుగోలు చేసిన వాటికంటే అధికంగా 1500 బస్తాలు విక్రయించినట్లు చూయించిన లెక్కలను గుర్తించాం. విచారణ చేపట్టి ఎక్కడ తేడా జరిగిందని గుర్తించి అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం.

- ఉదయ్ కుమార్, సీఈఓ

చర్యలు తీసుకుంటాం..

నర్వ సొసైటీలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి దోషులు ఎంతటివారైనా సరే చర్యలు తీసుకుంటామని పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రైతులు విక్రయించిన ధాన్యంలో తేడాలు వచ్చినట్లు గుర్తించామని త్వరలోనే సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని సూచించారు.

- లక్ష్మీకాంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్

అందుబాటులో జిలుగా విత్తనాలు



ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూరులోని ఆ గ్రూప్ రైతు సేవ కేంద్రంలో జిలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 300 బస్తాలు జిలుగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. 30 కేజీల బస్తా ధర రూ.843లు అని పేర్కొన్నారు. విత్తనాలు అవసరమైన రైతులు ఆధార్ కార్డు , పాస్ బుక్ జిరాక్స్ తీసుకుని మీ గ్రామ ఏ ఈ ఓ దగ్గర టోకెన్స్ తీసుకుని వచ్చి అగ్ర రైతు సేవ కేంద్రంలో టోకెన్లు ఇచ్చి విత్తనాలు తీసుకెళ్లాలని రైతులకు సూచించారు.

సమ్మెను మరింత పటిష్టం చేయాలి



ధరూరు : వీవోఏల సమ్మెను మరింత పటిష్టం చేయాలని మండల కమిటీ అధ్యక్షులు అంజి తెలిపారు. గద్వాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. ఐకేపీ వీవోఏలు 31 రోజుల పాటు మండల సమాఖ్యల ఎదుట సమ్మె పూర్తి చేసుకొని ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారం రాకపోవడంతో రేపటి నుంచి అన్ని మండలాలు జిల్లా సమైక్య ముందు సమ్మెను మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర కమిటీ తీర్మానించినట్లు పేర్కొన్నారు. దీంతో రేపటి నుంచి ఉదయం 10 గంటలకు అన్ని మండలాల వీవోఏ లు గద్వాల్ మండల సమైక్యకు చేరుకోవాలని జిల్లా కమిటీ తీర్మానించినట్లు వివరించారు.

మనిషి ఆకారం పోలిన వింత పురుగు



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల మండలం చెనుగొనిపల్లి గ్రామంలో హలీం పాషా ఇంటి ఆవరణలో ఉన్న చెట్టుకు మనిషి రూపం పోలిన వింత పురుగు కనిపించింది. ఈ వింత పురుగుకి కళ్లు, ముక్కు, నోరు, తలభాగం మనిషికి ఉండే విధంగా కనిపించడంతో అందరూ కూడా ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇలాంటి సంఘటననే దాదాపు 15ఏళ్ల కిందట గద్వాల పట్టణంలో కూడా ఇలాగే ఒక వింత పురుగు మనిషి ఆకారం పోలిన పురుగు కనిపించింది. గద్వాల పట్టణంలోని శేర్లి వీధికి చెందిన ఒక వ్యక్తి తెల్లవారుజామున టీ తాగేందుకు బయటకు వస్తున్న సందర్భంలో ఆ వింత పురుగు కనిపించినట్లు అప్పుడు కూడా అందరూ ఆశ్చర్యానికి గురైన విషయం తెలిసిందే. మొత్తం మీదా మనిషి ఆకారంలో ఉన్న వింత పురుగును చూసి అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఈసీ



ఊట్కూర్ : ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈసీ శ్రీనివాస్, సర్పంచ్ సుమంగళ , ఎంపీటీసీ రవి కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని తిప్రస్ పల్లి గ్రామంలో స్పెషల్ శానిటేషన్ పై గ్రామసభ నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని సూచించారు. గ్రామస్తులు గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. నీరు ఎక్కువ నిల్వ ఉన్న ప్రాంతంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తదితర అంశాలపై చర్చించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రవీణ్‌కు ఘన నివాళి

వీపనగండ్ల : మండలంలోని వల్లభాపురం గ్రామానికి చెందిన చింతకుంట ప్రవీణ్ అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు ప్రవీణ్ కుమార్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.ఆయన వెంబడి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వంశీ, రామ కృష్ణ, ఆంజనేయులు, యూత్ కాం గ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

